**కామెడీ కథ**

# అపరిచితురాలు

**ముచ్చర్ల రజనీశకుంతల**

## ఫ్లాష్...ఫ్లాష్

**సంచలనమ్...దారుణపురాణం ప్రతుల అమ్మకం లక్ష మించిపోయింది. తెలుగు, కన్నడ, తమిళ, హిందీతో పాటు దేశంలోని అన్ని భాషల్లోనూ పాఠకాదరణ పొందుతోంది. దీనికి కారణం అపరిచితురాలేనని కొన్ని వేల సంవత్సరాలకు పూర్వం, కొన్ని వేల సంవత్సరాల తర్వాత ఏర్పడే ప్రమాదాలను ముందే ఊహించి శిక్షలను దారుణ పురాణంలో పొందు పర్చడమేనని, ఇప్పుడా శిక్షలను అపరిచితురాలు అమలు చేయడమేనని నవల పబ్లికేషన్స్ ప్రచురణ కర్తలు చెబుతున్నారు.**

* * *

కంప్యూటర్ ముందు కూచుంది యెమో. ఆమె చేతివ్రేళ్ళు కీప్యాడ్ మీద కదులుతున్నాయి. ఆమె పొడవాటి జుట్టు సెంటీమీటర్ మేర కుదించుకుపోయి, ముళ్ళలా మారిపోయాయి. ఆమె కళ్ళు గుంటూరు కారంలా ఎర్రబారాయి. కంప్యూటర్‌లో చిన్నపాటి వర్షానికే కొట్టుకుపోయిన రోడ్లు కనిపిస్తున్నాయి.

వెంటనే ఆ రోడ్లు వేసిన కాంట్రాక్టర్ పేర్లను బయటకు తీసింది. చకచక ఆమె చేతివ్రేళ్ళు కదులుతున్నాయి. కాంట్రాక్టర్ల పేర్లు స్క్రీన్ మీద కనిపిస్తున్నాయి.

* * *

"ఎవరు నువ్వు?" ఆ కాంట్రాక్టర్లు అడిగారు. అప్పటికే వాళ్ళని అర్ధరాత్రి నిద్రలేపి పిచ్చకొట్టుడు కొట్టుకుంటూ తన డెన్‌కు తీసుకు వచ్చింది యెమో.

"నేను...నేనెవరో తెలియదా?" టెలిఫోన్ లైన్లు సరిగ్గా పనిచేయనప్పుడు మన వాయిస్ అవతలివాళ్ళకు ఎలా వినిపిస్తుందో అలా వుంది యెమో వాయిస్.

"ఎవరునువ్వు? పూలన్ దేవివా? ఆవిడ పోయారుగా?"

"కాదు..."

"మరి..స్పైడర్ ఉమెన్‌వా?"

"ఏయ్...ఏయ్..యె..యెమో..."

"యెమో..." ఒకడికి భయం, మరొకరి డయేరియా, ఇంకొకడికి మలేరియా మొదలైంది.

"ఏరా...రోడ్లు వేసి వారం కూడా అవ్వలేదు. అప్పుడే కొట్టుకుపోతాయా...ఏం...ప్రజలు గుంతరోడ్ల మీద స్కేటింగ్ చేయాలా?" కోపంగా అడిగింది యెమో.

"వర్షానికి రోడ్డు పాడైతే మేమేం చేస్తాం.." భయంగా అడిగాడొకడు.

"ఆ...వచ్చింది..రీటానా? కత్రినానా? నాలుగు చినుకులు పడితే రోడ్లు గుంతలు పడతాయా..ఒళ్ళిలా వుందేమిటి?"

"నూట రెండు డిగ్రీల జ్వరంతో..మలేరియా బాపతు" చెప్పాడు.

మళ్ళీ యెమో ఒత్తయిన జడ వెంట్రుకలు ముడుచుకుపోయాయి.

కంప్యూటర్ మీద ప...ని...ష్..అన్న అక్షరాలు టైప్ చేసింది.

* * *

యెమో డెన్‌లో అదే పనిగా హారన్ కొడుతూ సౌండ్ పొల్యూషన్ సృష్టించేవాళ్ళూ, వెహికల్ పొల్యూషన్‌ని జనం మీదికి వదిలేవాళ్ళూ, వేగంగా డ్రైవ్ చేసే, ఓవర్ టేక్ చేసేవాళ్లు, యాక్సిడెంట్లు చేసే వాళ్లు వున్నారు.

"మమ్మల్ని ఇక్కడికెందుకు తీసుకువచ్చారు?"

"మీతో బాంబులాట ఆడుకుందామని..." యెమో కోపంగా చెప్పింది. వాళ్ళు అదిరిపోయారు.

"మీరేం చేసారో మీకు తెలియదా?" కోపంగా గర్జించింది యెమో.

"మేమేం చేసాం?"

"రేయ్...రోడ్లు మీ సొంతం అనుకుంటున్నారా? పొల్యూషన్‌ని లీజుకు తీసుకున్నామని అనుకుంటున్నారా? రోడ్డు మీద హారన్ కొడుతూ, పక్కవాడి చెవులు చిల్లుపడేలా ఆ సౌండేమిటి? రకరకాల సౌండ్స్ ఏమిటి? ఓవర్‌టేక్ చేయడమేమిటి? వెహికల్స్ పొల్యూషన్ ఏమిటి...

రేయ్...రేయ్..మనిషి యాభై అయిదు డెసిబుల్స్ శబ్దతీవ్రత తట్టుకోగలడు..అది దాటితే చెవుడొస్తుంది. వినికిడి శక్తి తగ్గుతుంది. ఇప్పటికే మీలాంటి వాళ్ళ వల్ల ఎనభై డెసిబుల్స్ దాటింది. మీవల్ల చాలామంది తమ వినికిడి శక్తి కోల్పోయారు. దీనికి పనిష్‌మెంట్ ఏమిటో తెలుసా?"

వాళ్ళు భయంగా చూసారు. సూదులతో గ్రుచ్చుతారా? వేడి నూనెలో ఫ్రయ్ చేస్తారా? ఏనుగులతో తొక్కిస్తారా?

"హు..ఊహూ..దారుణపురాణంలో మీలాంటి సౌండ్ పొల్యూషనిస్టులకు ఏం శిక్షో తెలుసా..." అని వాళ్ళ వంక చూసింది యెమో.

కాల్ టు...

అత్యధికంగా సౌండ్ పొల్యూషన్, ట్రాఫిక్, వెహికల్ పొల్యూషన్ వుండే ఏరియాలో వాళ్ళను జట్లు జట్లుగా విడదీసి కళ్ళకు గంతలు కట్టి, చేతులు వెనక్కి విరిచి నిలబెట్టింది.

రకరకాల హారన్లు, శబ్దాలు అదేపనిగా వినలేక, పొల్యూషన్‌లో మొహం, శరీరం దుమ్ముబారిపోతుంటే భరించలేక, అటూ, ఇటూ పరుగెత్తే ఛాన్స్‌లేక, ఒక రోజంతా గడిపేసరికి, వాళ్ళ బాడీలోని పార్ట్స్ పీచు

"ఇప్పుడు రెండొందల నాలుగు డిగ్రీలు వుంటుంది చూడండి" అంటూ వాళ్ళని ఓ డొక్కువ్యాన్‌లో కుదేసి వాళ్ళే వేసిన రోడ్లమీద, నూట ఇరవై కిలోమీటర్ల స్పీడుతో వ్యాన్‌ని డ్రైవ్ చేసింది.

ఆ డొక్కురోడ్ల మీద వాళ్ళ ఒళ్ళు హూనం అయింది. "అమ్మా, అయ్యో, కుయ్యో, కుర్రో, మొర్రో... వద్దురో.." అని హాహాకారాలు, హోహోకారాలు చేసారు. సాయంత్రానికి ప్యాక్‌చేసిన బాడీలు హాస్పిటల్‌కు చేరాయి.

"వారం రోజుల్లో ఆ రోడ్లు సింగపూర్ రోడ్డుకు కజిన్స్‌లా వుండాలి. లేదంటే రోజుకోసారి, రెండు గంటలు ఆ డొక్కు రోడ్ల మీద మిమ్మల్ని తిప్పేయడం ఖాయం.." వార్నింగిచ్చింది యెమో.

"ఇదేం శిక్ష...?" గొణిగాడు డయేరియా.

"దారుణపురాణం..ఇలాంటి దారుణాలు సృష్టించిన వాళ్ళకు ఏ శిక్ష వేయాలో దారుణపురాణంలో వుంది. అదే మీకు వేసాను..సంఝే.." అరిచింది యెమో.

"ఝే...ఝే...ఝే..." ముగ్గురూ చెప్పారు.

అలా మళ్ళీ ప్రభుత్వాన్ని ఎదురు డబ్బులు అడక్కుండా రోడ్లు వేయడం మొదలెట్టారు. దారుణపురాణం ప్రకారం, కంకర వాళ్ళే మోయాలి. ఆ సీన్ మీరే విజువలైజ్ చేస్కోండి.

* * *

యెమో చేతి వ్రేళ్ళు కంప్యూటర్ కీప్యాడ్ మీద కదులుతున్నాయి. కంప్యూటర్‌లో చిన్నారి రుతిక మరణం కనిపించింది. సౌండ్ పొల్యూషన్ వినిపించింది. వెహికల్ పొల్యూషన్ దర్శనమిచ్చింది. రోడ్డు యాక్సిడెంట్స్, ప్రజలు చెవిటివాళ్ళు కావడం...

పీచయిపోయాయి. కళ్ళ నుంచీ నీళ్ళు, ముక్కు ల్లోకి వెళ్ళిన పొగ, దుమ్ము, ధూళి..చెవులు మొద్దుబారిపోయాయి.

ఆ రాత్రి హాస్పిటల్ బెడ్స్ మీద వాళ్ళని కుదే సింది యెమో.

"మళ్ళీ రోడ్డు మీద సౌండ్ పొల్యూషన్ సృష్టించినా, అడ్డదిడ్డంగా వెహికల్స్ నడిపించినా, పొల్యూషన్‌ని జనం మీదికి వదిలేసినా ఇదే శిక్ష" అంటూ వార్నింగిచ్చి, ఆ సి.డి.ని టీవీ ఛానెల్స్‌కు యిచ్చింది.

టీవీ ఛానల్స్‌లో అప రిచితురాలు వేసిన శిక్ష చూసి జనం హడలిపో యారు.

ఆరోజునుంచి ట్రాఫి క్‌లో మార్పొచ్చింది. జనం హారన్లు తప్పని సరి అయితేగానీ కొట్టడం లేదు. పొగవ దిలే వాహనాలు కని పించడం లేదు. పొల్యూషన్ చాలావ రకూ తగ్గింది.

★ ★ ★

కంప్యూటర్ కీప్యాడ్ మీద అపరిచితురాలు యెమో చేతులు కదు లుతూనే వున్నాయి. పేషెంట్ల ప్రాణాలతో ఆడుకునే డాక్టర్లకు, ఆస్పత్రుల సిబ్బందికి, అమాయకుల మీద ధాష్టీకం చేసే పోలీసు లకు టీవీ సీరియల్స్‌ని రోజుకు ఇరవై నాలుగు గంటలు చూపించడం...

పిల్లల చేత బండెడు పుస్తకాలు మోయించే స్కూళ్ళ యజమానులను, రోజూ బస్తాడు బియ్యం భుజాన వేసి కిలోమీటర్ల దూరం నడిపించటం, టీచర్ల చేతే హోమ్‌వర్క్ చేయించడం...సరుకుల్లో కల్తీ చేసేవా ళ్ళకు, ఆ కల్తీ సరుకులనే తినిపించడం..లాంటి శిక్షలు విధించి వాటిని సిడి తీసి, టీవీ ఛానెల్స్‌కు పత్రికలకు పంపడం మొదలుపెట్టింది అపరిచితురాలు.


అంతే...ఎక్కడ చూసినా అపరిచితురాలి టాపిక్కే. అపరిచితురాలు ఎలా వుంటుందో ఊహించి, ఆర్టిస్టు లతో గీయించి మార్కెట్‌లోకి వదిలారు. విపరీతమైన క్రేజ్ ఆ బొమ్మలకు. యెమో షర్ట్స్, యెమో ప్యాంట్స్..దానిమీద వచ్చిన లాభాలతో అందరినీ ఆదు

కుంటోంది యెమో.

★ ★ ★

"యాహూ.." పెద్ద కేకేసింది యమున. ఆమె చేతిలోని ఐస్‌ఫ్రూట్ ఆనంద్ మొహానికి తగిలింది.

"ఏయ్..యమునా ఏమైంది?" అడిగాడు ఆనంద్.



"నేను యమునని కాను, యెమోని.." అంటూ డ్రీమ్ ఫ్లాష్‌బాక్ చెప్పింది.

పగలబడి నవ్వి అన్నాడు ఆనంద్.

"నీ యెమో సంగతి తర్వాత..నీకో విషయం చెప్పాలి. మనిద్దరం ఆరు నెలల, ఆరు రోజుల, ఆరు గంటలుగా ప్రేమించుకుంటున్నాం. మా యింట్లో ఈ పెళ్ళికి మా అమ్మా, నాన్న ఒప్పుకోవడం లేదు. లక్షలు కట్నమిచ్చే వాళ్ళు వేలల్లో క్యూలో వున్నారని అంటు న్నారు" తలొంచుకున్నాడు ఆనంద్.

"మరి నువ్వేమనుకుంటున్నావ్?" పొడవాటి బాపూ జడ కుదించుకుపోతుండగా అడిగింది యమున.

"నాకూ అదే రైట్ అనిపిస్తోంది. ప్రాక్టికల్‌గా ఆలో చించు..అయామ్ సారీ యమునా.." ఇంకేదో అనబో

తుండగానే-

"నే.. కాల్ మీ యెమో..నీలాంటి వాడిని నేనే కాదు, ఏ ప్రేమికురాలూ క్షమించదు.." అంటూ పిడికిలి బిగించి, ఆనంద్ దవడమీద ఒక్కటిచ్చింది.

ముప్పయి అయిదు పళ్ళూ (జ్ఞానదంతం లేకపో వడం వల్ల) కింద రాలిపడ్డాయి. ఆనంద్ ట్యాంక్‌బం డ్‌లో బుద్ధుడి విగ్రహానికి కాస్త దూరంలో పడిపోయి,

"ర క్షిం చండి...రక్షించండి, నాకు ఈత రాదు" అని అరుస్తున్నాడు.

జనం రక్షించబోయారు. యమున ఉరఫ్ యెమో వారించింది. "వాడ్ని రక్షించవద్దు...ప్రేమ పేరుతో మోసం చేసే వాళ్ళకు ఇదే శిక్ష" అంది.

"ఇంతకూ మీరెవరో.." జనం అడిగారు.

"యెమో...అపరిచితురాలు.." అంటూ నడుచు కుంటూ వెళ్ళోంది యమున ఉరఫ్ అపరిచితురాలు.